దరఖాస్తులు చేసుకోవాలి

బడంగ్‌పేట్, మార్చి 5: తుక్కు గూడ మున్సిపల్ 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన తైబజార్ కూరగాయల మార్కెట్, పశువుల సంత, బట్టల షాపులు, చిరువ్యాపారాలు, కూరగాయల షాపులు, కొబ్బరి బొండాల షాపులు, బండి చెప్పుల దుకాణాలకు గురువారం ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు రూ. 1000 రుసుముతో దరఖాస్తు చేసుకోవాలని తుక్కుగూడ మున్సిపల్ కమిషనర్ వాణి రెడ్డి తెలిపారు. దరఖాస్తు తో పాటు రెండు లక్షలు డిపాజిట్ చేయాలన్నారు. మున్సిపల్ కమిషనర్ పేరు మీద నేషనల్ బ్యాంకులలో డీడీ తీయాలన్నారు. ఆదివారం సాయంత్రం కమిషనర్ పేరు మీద, 50వేల డీడీ నేషనల్ బ్యాంకులో, శాల్వాని సర్టిఫికెట్ మున్సిపల్ మేనేజర్ గారికి సమర్పించాలని తెలిపారు.

లోక్ అదాలత్‌లో కేసుల పరిష్కారం

మాట్లాడుతున్న జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీదేవి

ఆర్కే పురం, మార్చి 5 : జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని రంగారెడ్డి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీదేవి పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, తెలంగాణ న్యాయ సేవాధికార సంస్థ హైదరాబాద్ ఆదేశాల మేరకు మార్చి 8న రంగారెడ్డి జిల్లా లోని అన్ని కోర్ట్ లలో లోక్ అదాలత్ నిర్వహించనున్నామని, ఇదివరకు కోర్టు ముందుకు రాని కేసులు పెండింగ్‌లో ఉన్న కేసులు పరిష్కరించుకునే, రాజీ చేసుకునే వేదిక ఈ లోక్ అదాలత్ అని తెలిపారు. లోక్ అదాలత్ లో కేసు దాఖలు చేసినప్పుడు కోర్టు రుసుము చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. న్యాయస్థానంలో పెండింగ్‌లో ఉన్న కేసు లోక్ అదాలత్‌కు పంపబడి, ఆ తర్వాత పరిష్కరించబడినట్లయితే, వాస్తవానికి కోర్టులో చెల్లించిన కోర్టు రుసుము కూడా పార్టీలకు తిరిగి చెల్లించనున్నట్లు తెలిపారు. ఈ లోక్ అదాలత్ ద్వారా సమయం, డబ్బు వృథా కాకుండా ఉంటుందన్నారు. ఈ జాతీయ లోక్ అదాలత్ లో రాజీ పడదగ్గ క్రిమినల్ కేసులు, సివిల్ కేసులు, కుటుంబ తగాదా కేసులు, డబ్బు రికవరీకి సంబంధించిన కేసులు, మోటార్ వెహికల్ యాక్సిడెంట్ కేసులు, చిట్ ఫండ్ కేసులు, ఎలక్ట్రిసిటీ కేసులు, చెక్కు బౌన్స్ కేసులు , ఇతర రాజీకి వీలున్న కేసులు పరిష్కరించుకునే అవకాశం ఉందన్నారు.ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఫిర్యాదుదారులకు నమ్మకం కలిగించాలి

పహాడీ షరీఫ్ పీఎస్ ను సందర్శించిన పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు

పహాడీ షరీఫ్, మార్చి 5 : శాంతి భద్రతల పరిరక్షణతో పాటు పోలీస్ స్టేషన్ లకు వచ్చే ఫిర్యాదు దారులతో మానవతా దృక్పథం తో వ్యవహరించాలని రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు సూచించారు. బుధవారం పహాడీ షరీఫ్ పోలీస్‌స్టేషన్‌ను సందర్శించారు. పోలీస్ స్టేషన్ లో నమోదవుతున్న కేసులు, వాటి దర్యాప్తు ల పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా సీపీ సుధీర్ బాబు మాట్లాడుతూ ప్రజల్లో పోలీసులపై

సిబ్బందికి సూచనలు చేస్తున్న సీపీ

నమ్మకం మరింత పెరిగేలా సిబ్బంది పనితీరు మరింతగా మెరుగు పడాలని సూచించారు. స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో సామరస్య పూర్వకంగా వ్యవహరిస్తూ వారిలో నైతిక ధైర్యం కలిగించాలన్నారు. అనంతరం స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. స్టేషన్ రికార్డులను పరిశీలించడంతో పాటు రిసెప్షన్, పెట్రోలింగ్ స్టాఫ్ వంటి పలు విభాగాల పనితీరు, సీసీ టీవీల నిర్వహణ వంటి అంశాలను సమీక్షించారు. సమస్యాత్మక ప్రాంతాల సిబ్బంది ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. మహిళా భద్రతకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని సీపీ సిబ్బందికి సూచించారు.

ప్రొటోకాల్ పాటించని కార్పొరేటర్

మాట్లాడుతున్న బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు రవి ముదిరాజ్

చంపాపేట్, మార్చి 5 : చంపాపేట డివిజన్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీరెడ్డికి సమాచారం ఇవ్వకుండా ప్రొటోకాల్ నిబంధనలను ఉల్లఘిస్తున్న బీజేపీ కార్పొరేటర్ వంగ మధుసూదన్‌రెడ్డిని ఇకనుంచి అడ్డుకుంటామని ఎల్బీనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు రవిముదిరాజ్ అన్నారు. చంపాపేట చౌరస్తాలో బుధవారం డివిజన్ 1 బీఆర్ఎస్ అధ్యక్షుడు ముడుపు రాజు మారెడ్డితో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడుతూ కార్పొరేటర్ తన పద్ధతి మార్చుకోవాలని ఇటీవల చెప్పిన అతడిలో మార్పు కనిపించడం లేదన్నారు. ఎమ్మెల్యేకు కనీస సమాచారం ఇవ్వకుండా అధికారులను భయపెట్టి కార్పొరేటర్ డివిజన్‌లో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తున్నారని అన్నారు. కార్పొరేటర్ ఒంటెద్దు పోకడలను మానుకోవాలని ఎమ్మెల్యేకు తెలుపకుండా ఇకనుంచి డివిజన్‌లో కార్పొరేటర్ చేసే కార్యక్రమాలను అడ్డుకోనున్నట్లు రవిముదిరాజ్ హెచ్చరించారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు మేక సురేందర్‌రెడ్డి, చేగోని మల్లేశ్ గౌడ్, ఉమామహేశ్వర్, బొంబాయి, ప్రభాకర్, యాదగిరి, చందూయాదశ్ , శివగౌడ్, జగదీశ్ గౌడ్, గౌర శ్రీనివాస్, తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

ఆర్కే పురం, మార్చి 5: కమలా నగర్, భవ్య హాస్పిటల్ 11 కేవీ ఫీడర్ పరిధిలో విద్యుత్ మరమ్మతుల కారణంగా బుధవారం దిగువ తెలిపిన ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నట్లు సరూర్‌నగర్ విద్యుత్ శాఖ డీఈ కేకే రామకృష్ణ తెలిపారు. కమలానగర్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం రెండు గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు సరస్వతి నగర్, సిండికేట్ బ్యాంక్ కాలనీ, కమలానగర్, వివేకానంద నగర్ పరిసర ప్రాంతాలు, భవ్య హాస్పిటల్ ఫీడర్ పరిధిలో బాలాజీ కాలనీ, మోహన్ నగర్, సమతాపురి, సమతాపురి ఓల్డ్, శృంగేరి కాలనీ, స్నేహపురి కాలనీ పరిసర ప్రాంతాల్లో విద్యుత్‌ను నిలిపివేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

ప్రభుత్వ పథకాలు వినియోగించుకోవాలి

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే బలాల

సైదాబాద్ మార్చి 5 : ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన వారందరూ సద్వినియోగం చేసుకోవాలని మలక్ పేట ఎమ్మెల్యే అహ్మద్ బాలాల సూచించారు. బుధవారం పాతబస్తీలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేశారు. నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన 34 మందికి సంబంధించిన 17 లక్షల 24 వేల విలువైన చెక్కులను అందజేశారు. ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో సహాయపడుతుందని అన్నారు.

నేదునూరును మున్సిపాలిటీగా ఏర్పాటు చేయాలి



మాజీ ఎమ్మెల్యే కేఎల్ఆర్ కు వినతి పత్రం అందజేస్తున్న మాజీ వైస్ ఎంపీపీ

కందుకూరు , మార్చి 5 : మండల పరిధిలోని నేదునూరును మున్సిపాలిటీగా ఏర్పాటు చేయాలని మాజీ వైస్ ఎంపీపీ గంగుల శమంత ప్ర భాకర్ రెడ్డి కోరా రు. బుధవారం మాజీ ఎమ్మెల్యే కిచ్చన్నగారి లక్ష్మారెడ్డికి వినతి పత్రం అందజేసిన అనంతరం మాట్లాడుతూ తమ గ్రామాన్ని ఇతర మున్సిపాలిటీల్లో కలపకుండా ప్రత్యేకంగా మున్సిపాలిటీ ఏర్పాటు ఏర్పాటు చేయాలని కోరారు . కార్యక్రమంలో మండల కోఆర్డినేటర్ ఎండీ అజ్జల్ బేగ్, పీఏసీఎస్ డైరెక్టర్, సాద పాండు రంగారెడ్డి, అమరేందర్ రెడ్డి, ఇంద్రకంటి రాకేశ్‌గౌడు, గంగుల మాధవరెడ్డి, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు సురేశ్, దర్శన్, కృష్ణ నాయక్, వెంకటయ్య. మహేందర్, పాండు, భిక్షపతి, జంగిలి, శ్రీరాములు, నరసింహ, రమేశ్, భాస్కర్, నాని, శ్రీకాంత్, నరసింహ, వెంకటేశ్, శీను, దామోదర్, ప్రభాకర్, శంకర్, రవి పాల్గొన్నారు.

శివారు కాలనీల అభివృద్ధికి కృషి

వనస్థలిపురం, మార్చి 5 : వ్యవసాయ శాఖ అధికారులు సాహెబన్‌నగర్ శివారు లోని రాచకాలువను బుధవారం పరిశీలించారు. కాలువ గుండా పైప్‌లైన్ వేసేందుకు ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి ప్రతిపాదించారు. ఈ నేపథ్యంలో ఇరిగేషన్ శాఖ డీఈ శుక్లజా, ఏఈ సతీశ్, వర్క్ ఇన్‌స్పెక్టర్ అశోక్ పరిశీలించారు. బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు కటికరెడ్డి అరవింద్‌రెడ్డి రాచకాల్వ ప్రాంతాలను వారికి చూపించి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాచకాల్వ ప్రాంతాన్ని ప్రజలకు ఉపయోగపడేలా చేయడానికి ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. శివారు కాలనీల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామన్నారు.

రాచకాలువను పరిశీలిస్తున్న ఇరిగేషన్ అధికారులు, అరవింద్‌రెడ్డి

పెండింగ్ విద్యుత్ బకాయిలు చెల్లించాలి

ఆర్.కె.పురం, మార్చి 5 : పెండింగ్ విద్యుత్ బకాయిల వసూళ్లలో భాగంగా బుధవారం సరూర్ నగర్ సర్కిల్ పరిధిలోని కొత్తపేట సెక్షన్‌లో బిల్ స్టాఫ్ సర్వీస్‌లను తనిఖీ చేశారు. ఓ వ్యక్తి అనుమతి లేకుండా సర్వీస్ విద్యుత్‌ను వాడుకుంటుండడంతో వెంటనే అట్టి సర్వీసు బేసిక్ బిల్లు చేసి రూ.75000 వినియోగదారుడి చేత కట్టించారు. బకాయిలు ఉన్న సర్వీస్ కనెక్షన్ లను నిలిపి వేశామని యజమానులు బకాయిలు మొత్తాన్ని చెల్లించి తమ సర్వీస్ ను పునరుద్ధరించుకోవలసినదిగా అధికారులు కోరారు. విద్యుత్ బిల్లులు పెండింగ్ ఉన్న వినియోగదారులు తొలగించిన తమ సర్వీసులను బకాయిలు చెల్లించకుండా స్వయంగా పునరుద్ధరించుకుంటే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వినియోగదారులు గ్రహించి వారి యొక్క విద్యుత్ బకాయిలను సకాలంలో చెల్లించి విద్యుత్ సంస్థకు సహకరించవలసినదిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ అంజయ్య సూపరింటెండెంట్ ఇంజినీర్ మాధవ రెడ్డి డివిజనల్ ఇంజినీర్ కేకే రామకృష్ణ సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ ఆర్ రమణ రెడ్డి అకౌంట్ ఆఫీసర్ అసిస్టెంట్ డివిజనల్ ఇంజినీర్, అసిస్టెంట్ ఇంజినీర్ పాల్గొన్నారు

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

యాంటీడ్రగ్స్ పోస్టర్ ను ఆవిష్కరిస్తున్న సైదాబాద్ ఇన్‌స్పెక్టర్ రాఘవేంద్ర

సైదాబాద్, మార్చి 5: మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని సైదాబాద్ ఇన్ స్పెక్టర్ రాఘవేంద్ర అన్నారు. షహీద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్‌దేవ్ 94వ వర్ధంతి సందర్భంగా అఖిల భారత యువజన సమాఖ్య ఆధ్వర్యంలో రూపొందించిన యాంటీ డ్రగ్స్ పోస్టర్ ను బుధవారం సైదాబాద్ పోలీస్ స్టేషన్ లోని తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉజ్వల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని మత్తు పదార్థాలకు యువత దూరం ఉండాలని, మత్తు పదార్థాలను విక్రయించిన కొనుగోలు చేసిన కఠిన చర్యలు తప్పవన్నారు. మత్తు పదార్థాలను అరికట్టడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత యువజన సమాఖ్య హైదరాబాద్ వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మహమూద్, యువజన నాయకులు దశరథ్ నాయక్,దేసు నాయక్,రాజు తదితరులు పాల్గొన్నారు.

రహదారుల అభివృద్ధికి నిధులు మాజూరు చేయాలి

మేయర్ విజయలక్ష్మికి వినతిపత్రం అందజేస్తున్న కార్పొరేటర్ సుజాత, చంద్రశేఖర్‌రెడ్డి

వనస్థలిపురం, మార్చి 5 : హస్తినాపురం డివిజన్ పరిధిలోని రహదారుల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కార్పొరేటర్, స్టాండింగ్ కమిటీ మెంబర్ బానోతు సుజాత నాయక్ కోరారు. బుధవారం నగర మేయర్ విజయలక్ష్మిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ నూతనంగా నిర్మాణం చేపట్టాల్సిన రహదారులకు నిధులు కావాల్సి ఉందన్నారు. కాలనీల్లో పెండింగ్‌లో ఉన్న అన్ని సమస్యలను మేయర్ దృష్టికి తీసుకెళ్లామన్నారు. ఆమె సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. డివిజన్ అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గోపి రెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి ఉన్నారు.

ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు

కందుకూరు ,మార్చి 5: ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు కందుకూరులో ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి.మంగళవారం విద్యార్థులు 9 గంటల లోపు పరీక్షా కేంద్రాలకు చేరుకున్నారు. విద్యాశాఖ అధికారులు మండలంలోని 1282 మంది విద్యార్థులకు మూడు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 367, నేదునూరు మోడల్ స్కూల్ లో 554, మండల కేంద్రంలోని విద్యామయి ,కళాశాలలో 361, సెంటర్ ల లో విద్యార్థుల్లో కేటాయించినట్లు అధికారులు తెలిపారు. మొత్తం 41మంది గైరాజరయ్యారు. అందులో మోడల్ స్కూల్ లో 20 మంది ,ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 15 మంది, విద్యామయి కళాశాలలో 6 మంది గైరాజర్ అయినట్లు తెలిపారు ఉదయం తొమ్మిది గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు నిర్వహించారు .పరీక్షా కేంద్రాలకు ఎలక్ట్రానిక్ వస్తువులు, మొబైల్ ఫోన్లు, చేతి గడియారాలను అనుమతించలేదు. పరీక్ష కేంద్రాల వద్ద పోలీసులు ఘట్టి నిఘాను ఏర్పాటు చేశారు.

యథేచ్ఛగా ప్రభుత్వ భూములు కబ్జా

బోడుప్పల్, మార్చి 5: బోడుప్పల్ నరపాలక సంస్థ పరిధిలోని ప్రభుత్వ భూముల్లో రాత్రి రాత్రే అక్రమ నిర్మాణాలు చేస్తూ భూ బకాసురులు యథేచ్ఛగా కబ్జాకు పాల్పడుతున్నారు. సర్వే నంబర్ 63/1 లోని ప్రభుత్వ స్థలంలో ప్రభుత్వ పాఠశాలకు ఆనుకొని 1200 చదరపు గజాల కోట్ల విలువచేసే స్థలం ఉంది. కాగా బీఎస్పీ నాయకుడు బాలస్వామి తన మామ పేరుతో పత్రాలు సృష్టించి భూమిని కబ్జా చేయాలని రెండు నెలల క్రితం యత్నించారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకుడు బోడగళ్ల సదానంద్ కలెక్టర్, తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు అక్రమంగా నిర్మించిన కట్టడాలను అధికారులు తొలగించారు. తిరిగి మళ్లీ రాత్రి రాత్రి మళ్ళీ నిర్మాణాలు చేపట్టాడు. విషయం తెలుసుకున్న తహసీల్దార్ హసీనా, రెవెన్యూ అధికారులు పోలీసుల పహారాలు వేసిన గుడిసెలను నిర్మాణాలను తొలగించారు.

వృద్ధులు, దివ్యాంగులకు కేంద్రం చేయూత

వృద్ధుడితో ఆప్యాయంగా మాట్లాడుతున్న ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

ఆర్కే పురం, మార్చి 5: నేటి సమాజంలో మానసిక వికలాంగులు, వృద్ధులు, దివ్యాంగులకు చేయూతనందించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపుతుందని చేవెళ్ల పార్లమెంట్ సభ్యుడు కొండా విశ్వేశ్వరెడ్డి తెలిపారు. బుధవారం రంగారెడ్డి జిల్లా చేవెళ్ల పార్లమెంట్ మహేశ్వరం నియోజకవర్గం వరిధిలోని సరూర్‌నగర్ డివిజన్ లోని డిసాబుల్ రిహాబిలిటేషన్ సెంటర్ (సంక్షేమ కార్యాలయం)లో మానసిక వికలాంగులు,వృద్ధులు, దివ్యాంగులకు చేయూతనందించేందుకు చేపటునటువంటి ప్రత్యేక శిబిరాన్ని బీజేపీ కార్పొరేటర్లు ఆకుల శ్రీవాణి, రాధా ధీరజ్‌రెడ్డిలతో కలిసి ఎంపీ సందర్శించారు. ఈ సందర్భంగా వృద్ధులు, వికలాంగులు, మానసిక వికలాంగుల యొక్క ఇబ్బందులను స్వయంగా వారితో మాట్లాడి తెలుసుకున్నారు. అనంతరం ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ ఎలాంటి జీవనాధారానికి నోచుకోకుండా అధ్వాన స్థితిలో జీవనం గడుపుతున్నటువంటి వికలాంగులను ఆదుకోవడం ఎంపీగా తన బాధ్యత అన్నారు. కార్యక్రమంలో నాయకులు అందెల శ్రీరాములు యాదవ్, జీహెచ్ఏంపీ డిప్యూటీ కమిషనర్ అనంత సుజాత, నోడల్ అధికారి రమేశ్, డాక్టర్ జయశ్రీ, డాక్టర్ సుష్మిత, సజిత, శ్రీవాత్సవ్, శ్రీనివాస్, ఆకుల అంజనకుమార్, డివిజన్ అధ్యక్షుడు నర్సింహా రెడ్డి,పున్న గోవర్ధన్, కబీర్ దాస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ కోర్సుల పరీక్ష తేదీల ఖరారు

ఉస్మానియా యూనివర్సిటీ: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని అన్ని డిగ్రీ కోర్సుల పరీక్ష తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. బీఎస్సీ, బీఎస్సీ ఆనర్స్, బీకాం, బీబీఏ, బీఏ, బీబీఏ రిటైల్ ఆపరేషన్స్, బీబీఏ లాజిస్టిక్స్, బీబీఏ ఫ్యాషన్ మేనేజ్మెంట్, బీబీఏ ఫ్యాషన్ డిజైన్ మేనేజ్మెంట్, బీబీఏ బిజినెస్ అనలిటిక్స్ మూడు, అయిదో సెమిస్టర్ బ్యాక్‌లాగ్ పరీక్షలను ఈనెల 18వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు చెప్పారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను ఓయూ వెబ్సైట్ లో చూసుకోవాలని సూచించారు.

ఫలితాలు విడుదల

ఉస్మానియా యూనివర్సిటీ: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని ఎంఈడీ స్పెషల్ ఎడ్యుకేషన్ పరీక్షా ఫలితాలను విడుదల చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్‌ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కోర్సు మూడు, నాలుగో సెమిస్టర్ పరీక్ష ఫలితాలను విడుదల చేసినట్లు చెప్పారు. ఈ ఫలితాలను ఓయూ వెబ్సైట్ www. os mania. ac. in లో చూసుకోవాలని సూచించారు.

పన్ను చెల్లించకుంటే ఆస్తులు జప్తు చేస్తాం

బోడుప్పల్, మార్చి 5: బోడుప్పల్ నగరపాలక సంస్థ పరిధిలో వందశాతం ఆస్తిపన్నులను వసూలు చేయడమే లక్ష్యంగా కృషి చేస్తున్నామని కమిషనర్ ఏ.శైలజ అన్నారు. ఈ మేరకు బుధవారం ఆస్తి పన్ను బకాయిలను వసూలు చేయడానికి జప్తు వాహనాన్ని ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. అధిక మొత్తం బకాయి ఉన్న ఇంటి యజమానులకు రెడ్ నోటీసులు జారీ చేయనున్నట్లు ఆమె తెలిపారు. స్పందించనిచో ఏడు రోజులకు జప్తు వాహనంతో అధికారులు జప్తు వాహనంతో ఇంటికి చేరుకుని బకాయికి సరిపడా చరాస్తిని జప్తు చేస్తారని ఆమె స్పష్టం చేశారు. అంతేకాకుండా ఇంటి తాగునీటి, కనెక్షన్ డ్రైనేజీ కనెక్షన్ తొలగిస్తారని పేర్కొన్నారు.

శామీర్‌పేట: ప్రస్తుతం ఆర్థిక సంవత్సరం ముగింపు దశలో ఉన్నందున ప్రజలు ఆస్తిపన్ను చెల్లించాలని తూంకుంట మున్సిపాలిటీ కమిషనర్ వెంకట గోపాల్ కోరారు. బకాయిలు ఉన్న వారి జాబితాను తయారు చేసి, నోటీసులు జారీ చేశామన్నారు. నోటీసులో సూచించిన గడువులోగా పన్ను చెల్లించకుంటే ఆస్తి జప్తు చేయాల్సి వస్తుందన్నారు. ఆస్తి పన్ను వసూలుకు ప్రత్యేక బృందాలు పని చేస్తున్నాయన్నారు.

ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సహజం



గోవింద్‌రెడ్డిని సన్మానిస్తున్న డాక్టర్ శ్రీనివాస్ రుద్ర

సైదాబాద్ మార్చి 5 : మలక్ పేట జీహెచ్ఎంసీ సర్కిల్ పరిధిలో శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ గా పనిచేస్తున్న గోవింద్ రెడ్డి తన మాతృ సంస్థకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా బుధవారం మలక్‌పేట బీ బ్లాక్ లో ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో సర్కిల్ ఏఎం హెచ్ఓ డాక్టర్ శ్రీనివాస్ రుద్ర ముఖ్య అతిథిగా హాజరై ఆయనను ఘనంగా సత్కరించి, శానిటేషన్ సిబ్బందితో కలిసి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సర్వసాధారణమని పనిచేసే కాలంలోనే తోటి ఉద్యోగులతో ఉన్న పరిచయాలు, ప్రేమాభిమానాలు ఎప్పటికీ గుర్తుండిపోతాయన్నారు. ఈ సందర్భంగా గోవింద్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు, అధికారులు, సిబ్బంది తనకు సహకరించటం ద్వారా ప్రజలకు అనేక మెరుగైన సేవలను అందించానని గుర్తు చేశారు.అదేవిధంగా బదిలీ అయిన జవాన్లను కూడా ఈ సందర్భంగా వారిని సన్మానించారు.ఈ కార్యక్రమంలో జవాన్లు నర్సింగ్‌రావు, యాదయ్య , యాదగిరి,ఎస్ఎఫ్ఏ లు నాగరాజు, దేవేందర్, చంద్ర ప్రసాద్, రూపేశ్ కుమార్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఎట్టకేలకు వినియోగంలోకి మార్కెట్ షెడ్డు

కందుకూరు, మార్చి 5: ఎట్టకేలకు మార్కెట్ షెడ్డు వినియోగంలోకి వచ్చింది. ఎండకు ఎండి, వానకు నానుకుంటూ, రోడ్లపైనే కూరగాయలను విక్రయిస్తూ ,కాలం వెళ్లబోసుకుంటూ క్రయ విక్రయదారులు బతుకీడుస్తున్నారు. ఈ విషయాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మంత్రిగా ఉన్న ఎమ్మెల్యే సబితా రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. కూరగాయలను రోడ్ల పైన విక్రయిస్తుండడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని బిక్కుబిక్కుమంటూ విక్రయదారులు కూరగాయలను విక్రయిస్తున్నారని వారికి శాశ్వతంగా షెడ్డు నిర్మించి ఇవ్వాలని బీఆర్ఎస్ నాయకులు కోరడంతో అందుకు కావలసిన నిధులు మంజూరు చేయాల్సిందిగా స్థానిక నాయకులు కోరడంతో అందుకు స్పందించిన ఆమె తక్షణమే రూ.29 లక్షల నిధులను మంజూరు చేశారు. దీంతో షెడ్డు నిర్మించి పూర్తి చేశారు. రోడ్డు పైనున్న విక్రయదారులు షెడ్డులోకి వెళ్లి కూరగాయలను విక్రయించుకోవాల్సిందిగా, పలుమార్లు అధికారులు, ప్రజా ప్రతినిధులు సూచించిన వ్యాపారస్తులు ససేమిరా అంటూ మార్కెట్లోకి వెళ్లే తమ వ్యాపారాలు దెబ్బతింటాయని రోడ్డుపైనే కొనసాగిస్తూ వచ్చారు. ఈ విషయాన్ని గత నెల 16వ తేదీన నమస్తే తెలంగాణ దినపత్రికలో నిరుపయోగంగా కూరగాయల అనే కథనం ప్రచురితం కావడంతో అధికారులు స్పందించి విక్రయ దారులను ఒప్పించి మార్కెట్లోకి మార్చారు. దీంతో ఎంతో కాలంగా ఉన్న సమస్య నెరవేయడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

స్థాపితం: 21/12/1979, ఫోన్: 24520504, సెల్ నెం.9010200349
ది భాగ్యనగర్ రైతు సేవా సహకార సంఘం లిమిటెడ్
(ఆ.నెం.టి.బి.607)
(ఆర్థిక బ్యాంకు, ది హైదరాబాద్ (రంగారెడ్డి) జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ లిమిటెడ్)
ఇం.నెం.17-2-626/4/ఎ, దోభీఘాట్ క్రాస్ రోడ్స్, సైదాబాద్, హైదరాబాద్-59.
సర్వసభ్య సమావేశపు నోటీసు
తేది. 23-03-2025 ఆదివారము,
సమయం : ఉదయం 11.30 గంటలకు
స్థలము: నాదర్‌గుల్‌లోని సంఘ కార్యాలయ ఆవరణలో
ది భాగ్యనగర్ రైతుసేవా సహకార సంఘం లిమిటెడ్ వారు తమ సంఘ తదుపరి సర్వసభ్య సమావేశం ఆదివారం తేది: 23-03-2025 ఉదయం: 11.30 గంటలకు నాదర్‌గుల్‌లోని సంఘ కార్యాలయ ఆవరణలో PIC ఛైర్మన్ శ్రీ మర్రి నర్సింహారెడ్డి గారి అధ్యక్షతన జరుపుటకు నిర్ణయించడమైనది. కావున సంఘ సభ్యులందరు సకాలంలో హాజరై సమావేశాన్ని జయప్రదం చేయాల్సిందిగా కోరుతున్నాము.
ఇట్లు:
పాలకవర్గ అనుమతితో
పి.నారాయణ రెడ్డి
సెక్రటరీ
తేది : 06-03-2025

IN THE COURT OF THE XIII ADDL. DISTRICT JUDGE, VIJAYAWADA
O.S. 107 of 2022
Between:
Allu Murali Krishna and another ...Plaintiffs
AND
Vanga Subba Reddy and others ...Defendants
To
5. Guntaka Raghava Reddy, Son of Satyanarayana Reddy, D.No. 19-96, Kodandaram Nagar, P&T Colony, Dilsukhnagar, Hyderabad, Hyderabad city civil courts.
6. Guntaka Sitharama Reddy, Son of Satyanarayana Reddy, D.No. 19-96, Kodandaram Nagar, P&T Colony, Dilsukhnagar, Hyderabad, Hyderabad city civil courts.
7. Guntaka Prasada Reddy, Son of Satyanarayana Reddy, D.No. 19-96, Kodandaram Nagar, P&T Colony, Dilsukhnagar, Hyderabad, Hyderabad city civil courts.
8. Bommareddy Ratna Kumari, Daughter of Satyanarayana Reddy, D.No. 19-96, Kodandaram Nagar, P&T Colony, Dilsukhnagar, Hyderabad, Hyderabad city civil courts.
9. Guntaka Swarna Kumari, Daughter of Satyanarayana